## సీరియల్




[పదిహేడవ భాగము]

సులేమాన్ వంక చూసాను. అతని ముక్కూ, ముఖం యిసుకమయమైపోయింది. కళ్లు నులుముకుంటూ బిక్క ముఖంతో ఆమె వెనగ్గా నడుస్తూవచ్చాడు.

"ఏమయింది?" అన్నాను పరిస్థితి కొంత ఊహిస్తూ.

"టైంఫిక్స్ చేసి సరిగ్గా ట్రక్కు కిందకు బాంబ్ విసిరాను. బాంబు ప్రేలగానే గర్వంగా ముందుకు నడవబోయాడు సులేమాన్. అతన్ని ఓ మూలకి పడద్రోసి, నేనోమూల పడ్డాను.

"అప్పటికే ఓ టైరు ఎగురుకుంటూ వచ్చి అతనివీపుకు గ్రుద్దుకొంది. అలా బోర్లా పడివుండక నిలబడివుంటే ఆ టైరు తగలవల్సినచోట తగిలి ఈపాటికి ముక్కూ, ముఖం ఏక మైపోయివుండేవి." అంది కాన్స్యేరా, ఆ దృశ్యాన్ని ఊహించుకుని పకపక నవ్వుతూ.

నేనూ నవ్వకుండా ఉండలేకపోయాను.

సులేమాన్ ముఖం, శుభ్రంగా, నీళ్ళతో కడుక్కొని.

"నేనూ ఈసారి బాంబులు వేస్తాను" అన్నాడు బింకంగా,

"అలాగే, కాని—యెలా పేల్తుందో అని దగ్గరగా మోకాళ్ళమీద కూర్చుని చూస్తూ వుండకపోతే" అంది అంది నవ్వాపుకుంటూ కాన్స్యేరా.

యెవరికీ గాయాలు తగలకుండా శత్రువులను హాత మార్చినందుకు సంతోషంగా, మళ్ళీ గుర్రాల్ని సిద్ధంచేసి, జీపుని ముందుకి పోనిచ్చాను.

* * *

మధ్యాహ్నం రెండుగంటలు దాటింది.

జీపు స్టేరింగ్ కాన్స్యేరా చేతిలో కదుల్తోంది.

విపరీత మైన యెండ!

వేడిగాడ్పులు...దాని తాలూకు సన్నని శబ్దం. ఈ వేగంలో చీకటిపడినంతవరకూ ప్రయాణిస్తే తప్ప, చైనీస్ స్థావరం చేరుకునే అవకాశంలేదు. ఎందుకంటే యెడారి యిసుకలో స్పీడ్ నడపటం యెంతో కష్టం. పైగా వేడి మికి డ్రయివర్ స్థానంలో పనిచేయలేం.

ఉన్నట్టుండి వెనుక సీట్లోంచి బీప్ బీప్ మన్న శబ్దం వినవచ్చింది.

కాన్యోరా పక్కకి తిరిగి "మేజర్! మెస్సేజ్" అంది ఆత్రుతగా.

వెనకసీట్లో సులేమాన్ ఒళ్ళో పెట్టుకున్న వైర్ లెస్ సెట్ ని అందుకుని సెట్ ని ఆన్ చేసాను.

"హలో, హలో, కాలింగ్ N.W.O. సూడాన్... ఈజ్ దట్ డిసెర్ట్ హంటర్స్? ఈజ్ దట్ డిసర్ట్ హంటర్స్?"

"ఎస్, డిసెర్ట్ హంటర్స్ దిస్ సైడ్, హలో ప్లీజ్ ప్రొసీడ్"

"వేర్ ఆర్యూ."

"స్టిల్ ఆన్ దివే, రాత్రికి చేరతాం."

"హౌ ది థింగ్స్ ఆర్ గోయింగ్?"

"ఓ.కే. అవ్ టునా, ఆల్రెడీ ఫేస్డు వన్ ఎటాక్. వివరాలు యింపార్టెంట్ కాదు."

"ఓ.కే. ఒకవార్త."

"ప్లీజ్ ప్రొసీడ్."

"రేడియోలో యిప్పుడే వార్తలు వచ్చాయి. మావో ఈజ్ డెడ్. ఐ, రిపీట్... చైనీస్ నాయకుడు మావో మరణించాడు. ఇది మీకు ఉపయోగపడొచ్చు. మీరు వెళ్ళబోయేస్థావరంలో ఈరోజు తీవ్ర సంతాపం మెంటైన్ చేస్తారు. కట్టుదిట్టాలు కొంచెం సడలింప బడవొచ్చు. ఈ వాతావరణాన్ని వినియోగించుకొండి. కార్యం సాధించండి" అన్న నైరోబీమాటలు విన్పించాయి.

"థాంక్యూ ఫర్ దిన్యూస్. ఇట్ విల్ బి హెల్ప్ ఫుల్" అన్నాను సంతోషంగా.

"ఫ్రాన్సిస్ ది జర్నీ. అవసరమైతే కాల్ చెయ్యండి. మీ యోగక్షేమాలు యెప్పటికప్పుడు తెలియపర్చండి. ఓవర్ అండ్ యెండ్."

లైన్ కట్ అయింది. సెట్ ఆఫ్ చేసి వెనక సీట్లోని సులేమాన్ కందించాను.

విషయం అర్థమైన శాన్యోరా, విజయ సూచకంగా నవ్వింది.

మధ్యాహ్నం మూడు గంటలవుతుండగా ... ఉన్నట్లుండి వాతావరణంలో వేడి తగ్గిపోయింది.

ఎడారినంతా మేఘాలు చరచరా గొడుగులా కప్పేసాయి ఆకాశంలో.

రయ్యిన చల్లగాలి ఉధృతమై, మరో రెండు నిముషాల్లో దడదడా వర్షం కురవసాగింది.

జీపు ముందుభాగంమీద పెద్ద శబ్దంతో వర్షం మొత్తుతోంది.

ఆకాశంలో యుద్ధం జరుగుతున్నట్లు ఏదో బలమైన శక్తులు ఢీకొన్నట్లు ఉరుములు...

ఆకాశంలో రాక్షసుల ఆయుధాలు ఢీకొనగా వెలువడే నిప్పురవ్వల్లాంటి మెరుపులు!

అనుమానంతో చటుక్కున వైర్ లెస్ ఆన్ చేసాను.

"మధ్యాహ్నం-చండ్రుడు కాల్చి వేసే ఎండలో అకస్మాత్తుగా శీతలవాయువులు వీచి వర్షం కురవడమేమిటి?" ప్రశ్నించాను నైరోబీని.

"చైనీస్ సైంటిస్ట్ హోయాంగ్ హో తన ప్రయోగాల్లో ఉన్నట్టుమాత్రమే యిప్పటిపరకూ మనకందిన

ఇన్ ఫర్మేషన్. సందేహంలేదు. అది హోయాంగ్ హో ప్రయోగఫలితం. ఈ రోజున అతను సక్సెస్ పొందాడు- మీరు చూస్తోన్న వర్షం, మీరు చవిచూస్తోన్న చల్లని గాలి మేధావి హోయాంగ్ హో సృష్టించినవే! అతను సాధించిన ఫలితం!

"కానీ మెడియర్ బోయ్ పాపం ఈ విజయాన్ని- చైనీయులు సంతోషిస్తారో? అటుప్రక్క మావో పోయి నందుకు విచారిస్తారో? మాటర్ ఆఫ్ కో-యిన్సిడెన్స్- నవ్వాలో ఏడ్వాలో తెలియని పరిస్థితిలో ఉండొచ్చు. ఏది ఏమైనా- డూ యువర్ డ్యూటీ"

లైన్ కట్!

నాలో సంతోషానికి అంతులేదు. మానవుడు మొదటి సారిగా ప్రకృతిమీద విజయం సాధించాడు. సో, హోయాంగ్ హో యిన్నాళ్లూ పడుతున్న నిర్విరామకృషి ఫలించింది. ఎడారిలో కుంభవృష్టి కురిపిస్తున్నాడు.

అందరం సిగరెట్లు ముట్టించుకున్నాం.

జీపు అదే వేగంతో కదుల్తోంది.

వర్షపుజల్లులోపల పడకుండా ఏర్పాట్లుచేసాం. మరో గంట తర్వాత వర్షం ఠక్కున ఆగిపోయింది.

* * *

అరబిక్ ఎడారి అంతా కటిక చీకటి అలుముకుంది?!

రేడియాం డయల్ వాచ్ చూసుకున్నాను.

గంట ఎనిమిది.

మోకాళ్ళమీద కూర్చుని, కళ్ళు, చిట్లించుకొని ముందుకు చూసాను. రెండు ఫర్లాంగుల దూరంలో ఓ

పాడుపడిన బిల్డింగ్! చుట్టూ కొన్ని సైనిక-గుడారాలు. వాటి చార్ఛ్డ్ చార్జ్డ్ వైర్ ఫెన్సింగ్!

"అదే చైనీస్ స్థావరం" సన్నగా పల్కింది శాన్యోరా, స్వగతంలా.

భవంతిలో విద్యుద్దీపాలు అర్థచీకటిని పారద్రోలుతున్నాయి. "డి.సి. కరెంట్ సప్లయ్" అయి వుండాలి.

బైనాక్యులర్స్ కళ్ళముందునుంచి తీసాను. జర్కిన్ జేబులోంచి టార్చిలైట్ చేతిలోకి తీసుకొని "సులేమాన్! ఆ పాడుబడ్డ భవంతి గురించి నీకేమి తెల్సు?" అడిగాను.

"మేజర్ సాబ్! ఎడారి ప్రయాణీకులకి సదుపాయంగా వుండటాన్కి, విశ్రాంతి గృహంగా దాన్ని, పూర్వం అరబ్ రాజులు కట్టించారని వినికిడి" చెప్పాడు ఎడారి దొంగల నాయకుడు సులేమాన్ — జేబులోంచి ఓ పొడుగాటి చుట్ట తీసి వెలిగించుకుంటూ.

అదే అగ్గిపుల్లతో తన యిద్దరి అనుచరుల నోట్లోవున్న చుట్టల్ని ముట్టించాడు.

"సులేమాన్!" పిల్చాను.

"ఏంటి సాబ్?" అన్నాడు అగ్గిపుల్ల నేలకేసి కొట్టి దమ్ముపీలుస్తూ.

"నువ్విప్పుడు ఏం చేసావ్?" అన్నాను కోపంగా.

"చుట్ట వెల్గించాను. మీ ప్రశ్న నాకు బోధపడటం లేదు."

"మనం యిప్పుడు శత్రువుల స్థావరానికి దగ్గరగా వున్నాం. నువ్వుచీకట్లో కూర్చుని అగ్గిపుల్ల వెల్గించినపుడు ఆ శత్రువు తన రైఫిల్నో, మరతుపాకీనో, చేతిలోకి తీసుకుంటాడు...అదే పుల్లతో రెండో వ్యక్తి పుగాకుచుట్ట

ముట్టించినపుడు ఆ వెలుగుకేసి రైఫిల్ ని గురిచేస్తాడు. ఇహ అదే పుల్లతో మూడో వ్యక్తి, చుట్ట లేదా సిగరెట్ ముట్టించినపుడు ఏం చేస్తాడో నువ్వే చెప్పు."

"అరప్మెంది సాబ్! ఫైర్ చేస్తాడు! క్షమించండి."

"అందుకే ఒకే అగ్గిపుల్లతో ముగ్గురు సిగరెట్లు ముట్టించుకోకూడదనే నిబంధన మిలట్రీవాళ్ళలో వుంటుంది. యిప్పుడు మీరంతా, వారికిందే లెఖ్ఖ" అంటూ ప్రక్కకి తిరిగి —

"కాన్యోరా! మనం క్రాలింగ్ చేస్తూ వైర్ ఫెన్సింగ్ చేరుకోవాలి. సాధారణంలో రాత్రివేళ మిలిటరీ స్థావరాల్లో గుండ్రంగా తిరిగే ఫ్లడ్ లైట్ వుండాలి. అయితే యిప్పుడది అక్కడలేదు. బహుశా 'మావో' మరణంవల్ల ఫార్మాలిటీస్ పాటించి వుండరు. అయినా ముందు జాగ్రత్తకోసం, క్రాలింగ్ చేస్తూ పోడం మంచిది.

ఫెన్సింగ్ చేరుకున్నాక — మనకి స్థావరం లోపలి భాగంతో పరిచయంలేదు, సెంట్రీను ఎక్కడ వుంటాడో తెలియదు కాబట్టి నేను ముందుగా లోనికి ప్రవేశిస్తాను. అవసరాన్నిబట్టి 'వాకీ-టాకీ'లో మెస్సేజ్ యిస్తాను. అప్పుడు మీరు చొచ్చుకు రావాలి."

"భయంకర్! ఏమీ తెలియకుండా ముందుగా నువ్వొక్కడివీ శత్రువులమధ్యకి వెడతావా?" భయంగా పలికింది కాన్యోరా...

"సే మేజర్! నాట్ భయంకర్! యిప్పట్నుంచీ మీరంతా మిలట్రీ వ్యక్తులుగా ఫీలవ్వాలి-నాయకుడిగా నా ఆజ్ఞలపై-కామెంట్ చేయకూడదు. అండర్ స్టాండ్" అన్నాను కఠినంగా.

కాన్యోరా ఒక క్షణం మౌనం వహించి, బరువుగా నిట్టూర్పు వదిలింది. "ఓ.కే. మేజర్" అంది దృఢంగా తల ఊపుతూ.

"క్రాలింగ్ ఏమిటి?"__సులేమాన్.

"మనం నడుచుకుంటూ వెళ్ళడం లేదిప్పుడు. మోకాళ్ల మీదా మోచేతుల మీదా దేక్కుంటూ వెళ్ళాలి. నడుచుకుంటూ వెడితే ఏమౌతుందో తెల్సా. శత్రువు అటూ ఇటూ తిరుగుతూ, టార్చిలైట్ గబుక్కున వేస్తే కాంతి సూటిగా వచ్చి మన ముఖం మీద పడ్తుంది. మనం కళ్ళు నులుముకునేలోగా మన గుండెల్లో తుపాకీగుండు నాటుకొంటుంది.

అదే క్రాలింగ్ చేస్తూ, పోతే లైట్ కాంతి సాధారణంగా మినమీద పడదు. పడినా అర్ధకాంతి. శత్రువు అనుమానంగా, చూసే లోపల మనం కాల్చెయ్యొచ్చు."

"అర్ధమైంది సాబ్. చాల చక్కగా చెప్పారు."

"అంతా ప్లైం ప్రకారం జరగాలి. కాన్యోరా! మూవ్!" అజ్ఞ జారీచేసాను నేలమీదకు వంగి, ముందుకు పాకుతూ.

* * *

మోచేతులు, మోకాళ్ళ సాయంతో ముందుకు పాక్కుంటూ పోతున్నాం.

ఎదురుగా__మా అబ్జెక్ట్__ఆ పాడుడిన భవంతి_అర్ధకాంతిలో దూరంగా కనబడుతుండడంవల్లా, అది కేవలం తుప్పలు, రాళ్లు లేని యిసుక ప్రాంతం కావడంవల్లా, మేం టార్చిలైట్లు వెల్గించ లేదు.

తడి యిసుకమీద చరచరా ముందుకు ప్రాకుతున్నాను. నన్ను ఆ చీకట్లో వెనగ్గా అనుసరిస్తున్నారు శాన్యోరా, ఎడారి దొంగల నాయకుడు సులేమాన్, మరి యిద్దరు అనుచరులూ...

అంతా నిశ్శబ్దంగా వుంది.

ఎంతో అవసరమైతేతప్ప ఎవరినీ నోరు తెరవద్దని శాసించాను.

ఒక్కోసారి యిసుక గుట్టలను చూసుకొని జాగ్రత్తగా వాటి ప్రక్కనుంచి కదుల్తున్నాం.

చైనీస్ స్థావరం చూట్టూ వున్న వైర్ ఫెన్సింగ్ యింకా నల్భై గజాల దూరంలో వుండగా, ఆ నిశ్శబ్ద నిశిధిలో సులేమాన్ కంఠం భయంగా, గాభరాగా విన్పించింది.

"సాబ్! నా రెండో అనుచరుడు ఖాసిం మనవెనుక లేడు." సులేమాన్ వణుకుతున్న కంఠం విని టక్కున ఆగి, వెనక్కి చూసాను చీకట్లోకి.

శాన్యోరా, సులేమాన్, మరో అనుచరుడి ఆకారాలు అస్పష్టంగా కన్పిస్తున్నాయ్.

" వాట్ ది హెల్ హాపెండ్! అసలేమైంది?" కోపంగా, సన్నగా గొణిగాను.

"సాబ్! ఎవరి మట్టుకువాళ్ళం దీక్షగా ముందుకు క్రాలింగ్ చేస్తున్నాం. ఉన్నట్లుండి నా వెనుక అనుచరుడు ఖాన్ తట్టి ఆపాడు. ఖాసిం వెనక కదలడం లేదని అనుమానంవచ్చి పిల్చానని చెప్పాడు" సులేమాన్.

"జీసాబ్! ఓ నిముషం క్రిందటివరకూ అతని అలికిడి వెనగ్గా వినబడేది. ఎందుకో అనుమానంవచ్చి, చూసేసరికి ఖాసిం ఆకారం మాయమయింది"—అన్నాడు ఖాన్.

"వెనక్కి పదండి."

మినీ టార్చిలైట్ వెల్గించి, చేతివేళ్ళు కాంతికి సగం అడ్డంపెట్టి, వేళ్ళమధ్యనుండి ప్రసారమయ్యే గుడ్డికాంతితో అంతకుముందు మేము క్రాలింగ్ చేసిన ప్రాంతాన్నంతా వెతకసాగాను. వో పదిహేను గజాల వెనుక ఖాసిం కనబడ్డాడు, యిసుక నేలమీద పడి అర్ధ కాంతిని అతని ముఖంమీదనుండి, మెడమీదనుండీ, ఛాతీవరకు ప్రసారం చేసాను. అంతే, నాగుండెలు ఝల్లుమన్నాయి. ఖాసిం అప్పటికే మరణించాడు.

అతని నోట్లో నురగలు కనబడ్డాయి.

అతనిని ఏపామో కర్చి వుంటుంది.

నిశ్చేష్టుడనై అలా వుండిపోయాను.

సులేమాన్ కంగారుగా అతని శరీరమంతా తడిమాడు.

"సాబ్! 'సాకీ' అనబడే భయంకరమైన ఎడారిపాము ఖాసిం మెడమీద కాటువేసింది. ఈపాము కరిస్తే వెంటనే విషం ఎక్కుతుంది. నోరు పెగల్దు. నా కుడి ఖాసిం యిక లేడు." ఎడారిదొంగల నాయకుడు సులేమాన్ కంఠంలో— ఆవేదనా జీర స్పష్టంగా వినబడింది.

కాన్యోరా ఏం మాట్లాడ్డంలేదు.

"సులేమాన్! దయచేసి గట్టిగా మాట్లాడొద్దు. నిన్ను నువ్వు కంట్రోల్ చేసుకోవాలి." యింకా ఏదో అనబోతుండగా—

(సశేషము)